# విద్యార్థులు ఉన్నత స్థితి సాధించాలి



బ్యాగును అందచేస్తున్న స్వామిజీ తదితరులు

● సత్య విదానంద స్వామి



హాజరైన విద్యార్థులు

హలసూరు, ఆగస్టు 7 (న్యూస్‌టుడే): విద్యార్థులు ఉన్నత స్థితి సాధించాలని హలసూరు రామకృష్ణ మఠం స్వామిజీ సత్య విదానంద హితవు పలికారు. ఇక్కడి మర్ఫీటౌన్‌లోని కన్నడ పాఠశాలలోని విద్యార్థులకు మోడలిస్టిక్ ఇండియా సంస్థ సహకారంతో నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బూట్లు, బ్యాగులను అందచేశారు. ఈసందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు నుంచి లభించే సహకారాన్ని పొంది ఉత్తమ విద్యార్థులుగా ఎదిగేందుకు దోహదపడాలని ఇందుకు నేటి నుంచే కష్టపడాలని పిలుపునిచ్చారు. మోడలస్టిక్ సంస్థ ప్రతినిధి కవిత మాట్లాడుతూ సేవా భావం అనేది మొదటి నుంచే అలవర్చుకోవాలనిఅన్నారు. విద్యార్థులు కష్టపడి చదివిపాఠశాలకు మంచిపేరు తీసుకు రావాలని కోరారు. 225 మంది విద్యార్థులకు బూట్లు, బ్యాగులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ సంస్థ ప్రతినిధులు వరుణ్, రాకేష్, తెలుగు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణప్ప తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

## ప్రతి ఆదివారం సంగీత తరగతులు

బెంగళూరు, ఆగస్టు 7 (న్యూస్‌టుడే): బెంగళూరు గాయన సమాజం నిర్వహించే సంగీత సభలను ఆకాశవాణిలో అమృత వర్షిణి ఛానల్‌లో ప్రసారం చేయనుంది. సంస్థ 40వ సంగీత సభలో ఉపన్యాసకులు, సాంకేతిక నిపుణుల చెప్పే సంగీత విషయాలను రేడియో ప్రసారం చేస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈనెల 10, 17, 24, 31వ తేదీల్లో ఆదివారం ఉదయం 7.30 నుంచి 8.00 గంటల వరకు ప్రసారమవుతుందని తెలిపారు.

## బళ్లారి ఏఎస్పీగా అశోక్‌కురేరా

బళ్లారి (విమ్స్), ఆగస్టు 7 (న్యూస్‌టుడే): బళ్లారి జిల్లా ఏఎస్పీగా అశోక్‌కురేరా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ట్రోస్గర్ బదిలీ కావటంతో కురేరా నియమితులయ్యారు. ఆయన గతంలో బెళగావి సివిల్ రైట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలో ఏఎస్పీగా , బెంగుళూరు డిసిసిగా పనిచే

## భారత క్రీడాకారుల 'ప్రతిభ'



కిరణ్‌కుమార్



అవిజ్యదే



దీపక్

బెంగళూరు, ఆగస్టు 7 (న్యూస్‌టుడే): లండన్‌లోని రాయల్‌హల్‌వే క్రీడా ప్రాంగణంలో భారత జట్టు, టాటా టీ అర్సెనల్ అంతర్జాతీయ ఫుట్‌బాల్ ఉత్సావాల్లో చరిత్ర సృష్టించారు. దక్షిణాఫ్రికాకు చెందిన మార్క్స్ పార్క్ జట్టుపై 2-1 స్కోర్‌తో

